## ఎట్టకేలకు రంగనాథ స్వామి ఆలయంలో విచారణ



**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 19, ప్రభాతవార్త:** పోచారం డివిజన్ యంనంపేట్ శ్రీ రంగనాథ స్వామి దేవాలయ కార్యాలయంలో సోమవారం దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు ఆదాయ వ్యయాలపై విచారణ జరిపారు. దేవాలయ ఆదాయ వ్యయాలపై ఆలయ ఈవో అవకతవకలకు పాల్పడ్డారని ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులు ఇటీవల దేవాదాయశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆలయ కమిటీ సభ్యుల ఫిర్యాదు మేరకు ఆలయంలోని కార్యాలయంలో ఉన్నతాధికారులు విచారణ జరిపారు. ఆలయ ఈవో భాగ్యలక్ష్మి సమక్షంలో అధికారులు దేవాలయానికి గత 2022 సంవత్సరం నుండి వచ్చిన ఆదాయం, ఖర్చుల వివరాలపై ఆరా తీసినట్లు తెలిసింది. దేవాలయానికి వస్తున్న ఆదాయం, ఖర్చులు, చేసిన అభివృద్ధి తదితర విషయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. అతి తొందరనే ఆదాయ వ్యయాలపై పూర్తిస్థాయి నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల విచారణ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు ఉన్నతాధికారుల విచారణపై ఆరా తీశారు.




## మైనార్టీ సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి



కుట్టుమిషన్లను పంపిణీ చేస్తున్న ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి, ఎంపి ఈటల

**మేడ్చల్, జనవరి 19, ప్రభాతవార్త :** పేద ప్రజల అభ్యున్నతి, మైనార్టీల సంక్షేమం కోసం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ మైనార్టీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ మహిళా శక్తి పథకంలో భాగంగా మైనారిటి మహిళలకు సోమవారం మేడ్చల్ పట్టణంలోని జీఎన్ఆర్ ఫంక్షన్ హాలులో కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన మహేందర్‌రెడ్డి మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డితో కలిసి లబ్దిదారులకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మిగతా 2లో




# ఇబ్రహీంపట్నం సీటు యమ హీటు

**మున్సిపాలిటీలకు సంబంధించి ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్ జాబితాలు రాజకీయ వర్గాల్లో గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి. ఇప్పటి వరకూ వేసుకున్న లెక్కలన్నీ ఒక్కసారిగా మారిపోవడంతో, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులపై ఆశలు పెట్టుకున్న నేతలు నిరాశకు గురయ్యారు.**

- జనరల్ కోటాకు చైర్మన్ గిరి
- వార్డుల్లో ఆశావహుల అంచనాలు తల్లకిందులు
- బలమైన నాయకత్వం ఉన్న చోట్ల రిజర్వేషన్ల షాక్
- కోటా ఏదైనా పట్టు కోసం పాకులాట
- ఎంత ఖర్చయినా గెలుపే లక్ష్యంగా పావులు

**రంగారెడ్డి అర్బన్, ఇబ్రహీంపట్నం, జనవరి 19, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ ఈసారి హోరాహోరీ కానుంది. ఛైర్మన్ పీఠం కోసం కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ప్రధానంగా తలబడనున్నాయి. తాజాగా ఖరారైన వార్డు రిజర్వేషన్లు రాజకీయనాయకుల లెక్కలు తారుమారు కావడంతో ఆశావాహుల్లో గందర గోళం నెలకొంది. ఇబ్రహీంపట్నం మున్సి పాలిటీలో మొత్తం ఓటర్లు 25,993 మంది ఉండగా.. అందులో పురుషులు 12,741, మహిళలు 13,252 మంది ఉన్నారు. 2020లో జరిగిన ఎన్నికలలో ఈ నియోజకవర్గం ఎస్సి జనరల్‌కు కేటాయించగా.. బిఆర్ఎస్ ఆధిపత్యాన్ని చాటి తన ఖాతాలో వేసుకుంది. ఇక్కడ ఉన్న 24 వార్డు స్థానాలకు గాను 14 చోట్ల బిఆర్ఎస్ గెలుపొందగా.. కాంగ్రెస్ 6 స్థానాలలో విజయం సాధించింది. బిజెపి రెండు స్థానలతో సరి పెట్టుకుంది. మరో ఇద్దరు ఏకగ్రీవం అయ్యారు. బిఆర్ఎస్ అభ్యర్థి కప్పరి స్రవంతి ఛైర్పర్సన్‌గా ఎన్నికయ్యారు. ప్రస్తుత ఎన్నికలలో 24 వార్డులకు గాను.. ఎస్‌సిలకు 6, ఎస్‌టిలకు 1, బిసిలకి 5, మిగతా 2లో

# నరకప్రాయంగా నాగారం చదువులు

**ధారూరు, జనవరి 18, ప్రభాతవార్త :** ధారూర్ మండల పరిధిలోని నాగారం గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టు తయారైంది. శిథిలావస్థకు చేరిందని పాత భవనాన్ని కూల్చివేసి మూడేళ్లు గడుస్తున్నా, కొత్త భవనం స్లాబ్ దశలోనే ఆగిపోవడంతో చిన్నారుల చదువు ప్రాణసంకటంగా మారింది. ప్రత్యామ్నాయంగా కిలోమీటరు దూరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తరగతులు నిర్వహిస్తుండటంతో, అక్కడికి వెళ్లే దారి విద్యార్థులకు నరకప్రాయంగా మారింది.

**-ప్రమాదకర ప్రయాణం.. తల్లిదండ్రుల గుండెల్లో గుబులు..**

ప్రాథమిక పాఠశాల విద్యార్థులు చిన్న పిల్లలు కావడంతో, గ్రామం నుండి కిలోమీటరు దూరంలో ఉన్న హైస్కూల్‌కు నడిచి వెళ్లడం వారికి భారంగా మారింది. ఈ ప్రయాణంలో ఎదురయ్యే సవాళ్లు భయాందోళనకు గురి చేస్తున్నాయి. పాఠశాలకు వెళ్లే దారిలోనే పెద్ద చెరువు ఉంది. చిన్న పిల్లలు కావడంతో నడుచుకుంటూ వెళ్లే సమయంలో ఏమరపాటుగా ఉంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తల్లిదండ్రులు వణికిపోతున్నారు.

**-రద్దీగా ఉండే ప్రధాన రహదారి..**

గ్రామం నుండి స్కూల్‌కు వెళ్లే మార్గం ప్రధాన రహదారి కావడంతో 24 గంటలు భారీ వాహనాలు, వేగంగా వెళ్లే మోటారు సైకిళ్ల రద్దీ ఉంటుంది. ఫుట్‌పాత్ లేని ఈ రోడ్డుపై చిన్నారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోంది.

గత ప్రభుత్వ హయాంలో రూ. 60 లక్షలతో ప్రారంభమైన ఈ భవన నిర్మాణ ప నులు ప్రస్తుతం కాంట్రాక్టర్ బిల్లుల బకాయిల కారణంగా నిలిచిపోయాయి. 2023లో పాత భవనాన్ని కూల్చివేసిన అధికారులు, కొత్త భవనాన్ని స్లాబ్ వరకే పరిమితం చేశారు. ప్రభుత్వం మారినా, నిధుల విడుదలపై స్పష్టత లేకపోవడంతో అసంపూర్తిగా భవన నిర్మాణం ఉంది. అధికారుల నిర్లక్ష్యం, నిధుల లేమి కారణంగా నాగారం గ్రామ చిన్నారుల విద్యకు శాపంగా మారాయి. కిలోమీటర్ల దూరం ప్రమాదకరమైన దారిలో వెళ్లలేక చాలామంది పిల్లలు బడికి వెళ్లడానికే భయపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు, కలెక్టర్ స్పందించి, పెండింగ్‌లో ఉన్న నిధుల ు విడుదల చేయించి, తక్షణమే భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



అసంపూర్తిగా ప్రాథమిక ఉన్నత పాఠశాల భవనం

**-రూ.21 లక్షలు ఖర్చు చేశా ను.. నయాపైసా రాలేదు : కాంట్రాక్టర్ నరోత్తం రెడ్డి**

నే ను సొంతంగా రూ.21 లక్షలు పెట్టి స్లాబ్ వరకు ప నులు పూర్తి చేశా ను. ఎన్నికల కోడ్ కంటే ముందే బిల్లులు సబ్మిట్ చేసినా, నేటికీ రూపాయి కూడా రాలేదు. అప్పులు తెచ్చి ప నులు చేశా ను. ఇప్పుడు వడ్డీలు కట్టలేక సతమతమవుతున్నాను.పాత బిల్లులు రాకుండా ప నులు ఎలా చేయాలి.

**-ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యులెవరు : కళ్లెం లక్ష్మణ్,**

మా చిన్న పిల్లలు కిలోమీటరు దూరం నడవలేక ఇబ్బంది పడుతున్నారు. దారిలో చెరువు ఉంది. ఎప్పుడూ వాహనాలు తిరిగే మెయిన్ రోడ్డు అది. పిల్లలు స్కూల్‌కు వెళ్లి ఇంటికి వచ్చే వరకు మాకు ప్రాణం ప్రాణంలో ఉండటం లేదు. అధికారులు మా పిల్లల ప్రాణాలతో చెలగాటమాడటం మా నుకుని, వెంటనే ఊర్లోనే స్కూల్ బిల్డింగ్ పూర్తి చేయాలి.

# మంచినీటి కోసం డిసి కార్యాలయం ముట్టడి

**ఘట్‌కేసర్, జనవరి 19, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో మంచి నీటి సమస్యలపై ప్రజలు ఆందోళనకు దిగారు. రైల్వే వంతెనకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు వేయకపోవడంతో వాహనాల రాక పోకలకు ఆటంకం కల్గుతుందని నిరసన తెలిపారు. అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా సమస్యలు పరిష్కారం చేయడం లేదని డీసీ కార్యాలయాన్ని ముట్టడించారు. సోమవారం ఘట్‌కేసర్ సర్కిల్ కార్యాలయం మందు వివిధ కాలనీ ప్రజలు పెద్దసంఖ్యలో వచ్చి ధర్నాకు దిగారు. ఖాళీబిందెలతో బైఠాయించి నినాదాలు చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. నీటి సమస్య పరిష్కరించాలని, ఆర్ఓబి వద్ద వాహనాల రాకపోకలకు వీలుగా సర్వీస్‌రోడ్డు వెడల్పు చేయాలని డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ ఆధ్వర్యంలో వివిధ కాలనీల నాయకులు, ప్రజలు చేరుకొని నీటి, రోడ్డు సమస్యలపై ఆందోళన నిర్వహించారు. సమావేశం హాలులో ప్రజావాణి కార్యక్రమం జరుగుతుండగా ఆఫీస్ బయట ధర్నా జరిగింది. అధికారులు బయటకు రావాలంటూ నినాదాలు చేయడంతో డీసీ అల్లూరి వాణి బయటకు వచ్చి ధర్నా చేస్తున్న వారితో చర్చించారు. మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్ డీసీకి వినతిపత్రం అందజేసి నీటి, రోడ్డు సమస్యలపై వివరించారు. దీంతో ఆమె స్పందించి వెంటనే నీటి సరఫరా ఏఈని పంపించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఘట్‌కేసర్ డివిజన్ పరిధిలో ఉన్న పలు కాలనీలలో జనాభా పెరుగుతుండటంతో మంచినీటి సమస్య నెలకొందని నీటి సరఫరా సక్రమంగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. గాంధీనగర్, బాలాజీనగర్, ద్వారకానగర్, ఇడబ్ల్యుఎస్‌కాలనీ, పటేల్‌నగర్, సోనాకాలనీ, వేమనానగర్, మేడపాటినగర్, సుశాంత్‌నగర్, కొండాపూర్ సంఘ మిత్రకాలనీ, దత్తాత్రేయనగర్, పరమేశ్వరీ నగర్, ఎన్ఎఫ్‌సీకాలనీ, ప్రశాంత్‌నగర్, మారుతీనగర్, శివారెడ్డి గూడ, మైసమ్మగుట్టకాలనీ ప్రజలు నీటి కొరతతో అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. బుగ్గాబావి, బ్రూక్‌బాండ్‌కాలనీ, సాయినగర్, టీచర్స్‌కాలనీ, మారుతీనగర్, కెఎల్ఆర్‌నగర్, శివారెడ్డిగూడ, మైసమ్మగుట్టకాలనీ, సన్‌షైన్‌పార్క్ ఫేస్-1, ఫేస్-2లలో నీటి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పలు చోట్ల నిరుపయోగంగా ఉన్న మంచినీటి ట్యాంకులను శుభ్రం చేసి వినియోగంలోకి తీసుకురావడం ద్వారా, అవసరమైన చోట్ల నీటి పైపు కనెక్షన్లు ఏర్పాటు చేస్తే సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు. పట్టణంలో నిర్మిస్తున్న రైల్వేవంతెనకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేస్తే బస్సులు, వాహనాల రాకపోకలకు అవకాశం ఉంటుందని మిగతా 2లో



ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న స్థానికులు





మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ నూతన కార్యాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న మహేందర్‌రెడ్డి, ఫొటోలో ఎంపి ఈటల, ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి తదితరులు, అలియాబాద్ మున్సిపాల్టీలో ఇందిరమ్మ చీరెలను పంపిణీ చేస్తున్న దృశ్యం

## ఇచ్చిన హామీలన్నీ దశలవారీగా

# అమలు చేస్తున్నాం

### ఛీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి- రూ.40 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

**శామీర్‌పేట (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), జనవరి 19, ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లాలోని మూడు మున్సిపాల్టీల్లో సుమారు రూ.40కోట్లతో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వ ఛీఫ్‌విప్,ఎమ్మెల్సీ పి.మహేందర్‌రెడ్డి శంకుస్థాపనలు, ప్రారంబోత్సవాలు చేశారు. ప్రభుత్వ ఛీఫ్‌విప్ ఎమ్మెల్సీ డాక్టర్ పి.మహేందర్‌రెడ్డి, మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డిలు కలిసి సుడిగాలి పర్యటన చేశారు. దీనిలో వారితో పాటు జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, పలువురు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి నాయకులు కూడ వారితో పాటు పాల్గొన్నారు. ..సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు మేడ్చల్ నియోజకవర్గంలోని మూడుచింతలపల్లి మున్సిపాల్టీలో, అలియాబాద్ మున్సిపాల్టీలో, ఎల్లంపేట్ మున్సిపాల్టీల్లో వారు ఆ ముగ్గురు కలిసి సుడిగాలి పర్యటన చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికలతో అధికారిక కార్యక్రమంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి ఎన్నికల స్టంట్‌గా మారింది. వారితో పాటు డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, రాష్ట్ర నాయకులు హరివర్ధన్‌రెడ్డి, నక్క ప్రభాకర్‌గౌడ్, పి.మహిపాల్‌రెడ్డి, మేడ్చల్ ఎఎంసి ఛైర్మన్ బి.నర్సింలుయాదవ్, జిల్లా ఆర్టీఎ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు దోసకాయల వెంకటేశ, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేశ్, ఎల్లంపేట్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు విఘ్నేశ్వర్‌రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, ఆయా మున్సిపాల్టీ బిజెపి నాయకులు, పలువురు బిఆర్ఎస్ నాయకులు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. మూడుచింతలపల్లి మండల కేంద్రంలో మిగతా 2లో



మహిళా సంఘాలకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

# సంక్షేమ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యం

### పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**పరిగి, జనవరి 19, ప్రభాతవార్త :** ప్రభుత్వం అందించే పథకాలలో మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తున్నామని, మహిళల ఆశీర్వాదంతో ప్రజాపాలన కొనసాగిస్తున్నామని పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు. పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా స్వయం సహాయక మహిళా సంఘాలకు రూ.23 లక్షల వరకు వడ్డీ లేని రుణాల చెక్కులను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి మహిళా సంఘాలకు అందించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి . రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు మహిళల పేరుమీదనే ఇస్తున్నామని, మిగతా 2లో

## రైతుల అవసరాలు ముందే..

# తెలుసుకుంటున్నాం

**చేవెళ్ల, జనవరి 19, ప్రభాతవార్త :** రైతుల సంక్షేమం కోసం నిరంతరం సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని, రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంతో ముందుకు సాగుతుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. సోమవారం చేవెళ్ళ మండలం కేంద్రంలోని వ్యవసాయం శాఖ కార్యాలయం ముందు చేవెళ్ల, మొయినాబాద్, శంకర్‌పల్లి, షాబాద్ మండలాలకు చేందిన రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం రాయితీపై పరికాలను అందజేశారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతర పాటుపడుతుందన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులకు చేయూత నిచ్చేందుకు సబ్సిడిపై వ్యవసాయ పరికరాలను అందజేస్తుందన్నారు. రైతులకు రుణామాఫీ చేసిన ఘనత సిఎం రేవంత్‌రెడ్డికే దక్కిందన్నారు. రైతుల కొసం సబ్సిడిపై విత్తనాలను కూడ అందజేస్తుందన్నారు. రైతుల అవసరాలను ముందుగానే తెలుసుకుని రైతుల సమస్యలు తీర్చుతున్న ప్రభుత్వంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పోల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్ధ చైర్మన్ మదుసూదన్‌రెడ్డి,మార్కెట్ కమిటి చైర్మన్‌లు పెంటయ్యగౌడ్, సురేందర్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి డైరెక్టర్‌లు పాండు, జెఎల్ఆర్, సహకార సంఘం చైర్మన్‌లు ప్రతాప్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నాయకులు మర్పల్లి క్రిష్ణారెడ్డి, బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి, పడాల ప్రభాకర్, ఆగిరెడ్డి, రవీందర్ తదితరుల పాల్గొన్నారు. మాజీ జడ్‌పిటిసి బాల్‌రాజ్ శ్రీనివాస్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, యాదగిరి, లీడ్ ఇండియా శ్రీనివాస్‌రెడ్డి, మంగళి యాదగిరి పాల్గొన్నారు.



రైతులకు వ్యవసాయ పనిముట్లను అందజేస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి

# పండుగ వాతావరణంలో గణతంత్ర వేడుకలు

### అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి ఆదేశం

**రంగారెడ్డి అర్బన్, జనవరి 19, ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 33 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖకు సంబంధించి 14, ఇతర శాఖలకు సంబంధించి 19 దరఖస్తులు అందాయి. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి జిల్లా అధికారులతో గణతంత్ర దినోత్సవం వేడులకల ఏర్పాట్లపై మాట్లాడుతూ వేడుకల్లో వివిధ శాఖలకు సంబంధించిన స్టాల్స్, శకటాలు ఏర్పాటు చేయాలని, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అధికారులందరు సమన్వయంతో పనిచేసి గణతంత్ర వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించేలా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, తహశీల్దారులు, సూపరింటెండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# దర్గాల రూపురేఖలు మారుస్తున్నాం

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### రూ.12 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

**కొత్తూరు, జనవరి 19, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వంలో జెపి దర్గా రూపురేఖలు మారనున్నాయని, అభివృద్ధి పనుల కోసం రూ.12 కోట్లను మంజూరు చేశామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. సోమవారం కొత్తూరు మండలం ఇనుముల్ నర్వ జెపి దర్గాలో మీడియా సమావేశంలో దర్గా అభివృద్ధి కార్యక్రమాల పై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడారు... ప్రఖ్యాత జహంగీర్ పీర్ (జేపీ) దర్గా సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. హెచ్ఎండిఏ నిధుల కింద రూ.12 కోట్లను మంజూరు చేసినట్లు ఫేస్-వన్ నిధుల ద్వారా ఈ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. జేపీ దర్గా పరిసర ప్రాంతాల్లో మౌలిక వసతులను ఆధునికీకరించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంద న్నారు. బస్టాండ్ నిర్మాణం, వక్ఫ్ బోర్డు భవనం, అండర్ డ్రైనేజ్ వ్యవస్థ, సీసీ రోడ్లు, ఇతర వసతుల అభివృద్ధి పను లు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు. భవిష్య త్తులో జేపీ దర్గా అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. దర్గా ప్రాంతాన్ని పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా మరింత అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయీద్ అజ్మత్ ఉల్లా ఉసేని మాట్లాడ మిగతా 2లో



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శంకర్



# ట్యాక్స్‌లు వసూలు చేయం

- బిఆర్ఎస్‌కు అమ్ముడు పోయిన పైలెట్ రోహిత్‌రెడ్డి
- ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

**తాండూరు, జనవరి 19, ప్రభాతవార్త:** తాండూరు ప్రజలు నమ్మి కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మె ల్యేగా గెలిపిస్తే వందల కోట్లకు బిఆర్ ఎస్ పార్టీకి అమ్ముడు పోయిన వ్యక్తి పైలెట్ రోహిత్‌రెడ్డి అని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం తాండూరు పట్టణం సాయిపూర్‌లో వివిధ వార్డులో చేపట్టిన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ తాండూరు అభివృద్ధే తమ ధ్యేయమని, తాండూరును మాడల్ మునిసిపల్‌గా తీర్చిది ద్దుతామని అన్నారు. గత పాలకుల మాదిరిగా శిలాఫలకాలు వేయకుండా మాటలు చెప్పకుండా చేతల్లో చేసి చూపిస్తామని అన్నారు. తనపై, మిగతా 2లో

# రహదారి భద్రత ప్రతి పౌరుడి బాధ్యత

**కుల్కచర్ల, జనవరి 19,ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు పాటించాలని ఎస్ఐ రమేష్ కుమార్ అన్నారు.జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని కామునిపల్లి గ్రామ శివారులో ఓ యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.సోమవారం అక్కడే వాహనదారులకు స్థానిక నాయకులతో కలిసి రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ కుమార్ మాట్లాడుతూ..రోడ్డు భద్రతానియమాలపై అవగాహన పెంచుకుని ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని సూచించారు.రహదారి భద్రత అనేది ఒకరి బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు.వేగ పరిమితులకు లోబడి డ్రైవింగ్ చేయడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపరాదని అన్నారు.డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ మాట్లాడరాదన్నారు.వాహనాలను అజాగ్రత్తగా నడపడం వల్లే 90 శాతం ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా


వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రమేష్ కుమార్

ఉపాధ్యక్షులు భీంరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ ఆంజనేయులు, గౌడ సంఘం మండల అధ్యక్షులు కృష్ణయ్య గౌడ్, వెంకటయ్య గౌడ్, బిఆర్ఎస్ సినియర్ నాయకులు రాజు, నర్సింలు,జంగయ్య, రుక్మదీన్ వాహనదారులు పాల్గొన్నారు.

# భద్రతా నియమాలు పాటించి ప్రాణాలు కాపాడుకోండి


రోడ్డు సేఫ్టీ వారోత్సవాలలో భాగంగా ప్రయాణికులతో మాట్లాడుతున్న ఎస్సై శేఖర్

**తలకొండపల్లి, జనవరి 19 ,ప్రభాతవార్త:** సమాజంలో ప్రతిరోజు ఏదో ఒక చోట ప్రమాదాలకు గురై ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని, రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని తలకొండపల్లి ఎస్ఐ శేఖర్ అన్నారు. సోమవారం తలకొండపల్లి మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ విగ్రహంవద్ద వాడు వారోత్సవాల్లో భాగంగా ప్రయాణికులకు నిబంధనలో తెలియజేశారు. సందర్భంగా ఎస్ఐ శేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ లేకుండా బైకు నడప రాదని, త్రిబుల్ రైడింగ్ చేయకూడదని, ప్రతి ఒక్కరూ లైసెన్సు తప్పనిసరిగా ఉంచు కోవాలని ఆయన సూచించారు. ఫోర్ వీలర్స్ నడిపే వ్యక్తులు తప్పనిసరిగా సీట్‌బెల్ట్ పెట్టుకోవాలని, చిన్నపిల్లలకు,మైనర్‌లకు వాహనాలు ఇవ్వ కూడదని, అలా ఇచ్చిన, వాహన యజమానులపై కేసులు నమోదు చేయ నున్నట్లు ఈ సందర్భంగా ఆయన సూచించారు. ప్రతి ఒక్కకూ రోడ్డు సేఫ్టీ నియమ నిబంధనలు తెలుసుకొని ప్రమాదాలను నివారించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో రాంపూర్ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్, రాజిరెడ్డి, శ్రీశైలం, బోళ్ల యాదగిరి, పాల్గొన్నారు.

# ప్రజలను క్షేమంగా ఇంటికి చేర్చడమే లక్ష్యం

**-ఫ్యూచర్ సిటి కమీషనరేట్ చేవెళ్ల డిసిపి యోగేష్ గౌతమ్**

**చేవెళ్ల, జనవరి 19, ప్రభాతవార్త:** ప్రజలను క్షేమంగా ఇంటి చేర్చడమే లక్ష్యంగా పోలీసులు పనిచేస్తున్నారని ఫ్యూచర్ సిటి చేవెళ్ల డిసిపి యోగేష్ గౌతమ్ అన్నారు. సోమవారం చేవెళ్ళ మండల కేంద్రంలో ఆరైవ్ ఆలైవ్‌లో భాగంగా రోడ్డు భద్రత మాసోత్సవాలను నిర్వహించారు. చేవెళ్ల కేంద్రంలో ఫ్యూచర్ సిటీ చేవెళ్ల డిసిపి యోగేష్ గౌతమ్,చేవెళ్ళ ఏమ్మెల్యే కాలే యాదయ్య,రాష్ట్ర పోల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడి ,జిల్లా గ్రంథాలయ సంస్ద చైర్మన్ మదుసూదన్‌రెడ్డి,చేవెళ్ల ఎసిపి కిషన్‌గౌడ్,చేవెళ్ల సిఐ శ్రీధర్ భూపాల్,డిఐ ఉపేందర్,ఎస్ఐలు సంతోష్‌రెడ్డి ,వనం శిరిష.బేగరి శిరిష్,తలారి తేజలు ఫ్యూచర్ సిటి పోలీసులు అధ్వర్యంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. సుమారు రెండు వందల యాభైమందితో చేవెళ్ల పట్టణంలో ర్యాలీతో పాటు ఉచితంగా ఎలి మెంట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఫ్యూచర్ సిటి కమీషనరేట్ చేవెళ్ల డిసిపి యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ ఫ్యూచర్ సిటి కమీషనరేట్ కమీషనర్ సుధీర్‌బాబు అదేశాల ప్రకారం అరైవ్ ఆలైవ్ రోడ్డు సేఫ్టీని పకడ్బందీగా చేపడుతున్నామన్నారు. ప్రజలు సురక్షితంగా ఇంటికి చేరి, ప్రజలు తమ కుటుంబంతో సంతోషంగా ఉండాలన్నారు.తరచే చేవెళ్ల రోడ్డులో రోడ్డు ప్రమాదాల కారణంగా ప్రాణ నష్టం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోతే అ కుటుంబం రోడ్డు పాలౌతుందన్నారు. ఇంటి యాజమాని చనిపోతే కుటంబంలోని ప్రతి ఒక్కరూ అనాధలౌతారన్నారు. మానవ తప్పిదాల వల్లనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయడం వంటి కారణాల వల్ల కుటుంబాలు తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందన్నారు.రోడ్డు ప్రమాదాలల్లో 40 ఎళ్ల లోపు వాళ్లు చనిపోతున్నారని, ఇలాంటి మరణాలను అపాలన్న సదుద్దేశ్యంతో ఫ్యూచర్ సిటి కమీషనరేట్ పోలీసులు అరైవ్ ఆలైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు.వాహనదారులు



చేవెళ్ళ మండల కేంద్రంలో ఆరైవ్ ఆలైవ్‌లో భాగంగా రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించిన ఫ్యూచర్ సిటీ కమీషనరేట్ చేవెళ్ల డిసిపి యోగేష్ గౌతమ్,చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య

డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ మాట్లాడవద్దని, ఫోన్ వచ్చినప్పుడు వాహనంను పక్కకు నిలిపి మాట్లాడాలన్నారు.ప్రతి వాహనదారుడు తప్పని సరిగా హెల్మెట్ సీట్ బెల్ట్‌ను ధరించాలన్నారు. వేగ పరిమితిని పాటించి, ట్రాఫిక్ రూల్స్‌ను పాటిస్తే ప్రమాదాలు సంఖ్యను తగ్గించవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్‌లు పెంటయ్యగౌడ్, సురేందర్‌రెడ్డి ,గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి డైరెక్టర్‌లు పాండు,జెఎల్ఆర్, సహకార సంఘం చైర్మన్‌లు ప్రతాప్‌రెడ్డి,వెంకట్‌రెడ్డి,నాయకులు మర్పల్లి క్రిష్ణారెడ్డి ,బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి,పడాల ప్రభాకర్,ఆగిరెడ్డి, రవీందర్ తదితరుల పాల్గొన్నారు. మాజీ జడ్‌పిటిసి బాల్‌రాజ్ శ్రీనివాస్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, మదుసూదన్‌గుప్తా, యాదగిరి,లీడ్ ఇండియా శ్రీనివాస్‌రెడ్డి,మంగళి యాదగిరి పాల్గొన్నారు.

## పదవతరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందించే వరకు ఉచితంగా స్నాక్స్ పంపిణీ

**..దాత, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు నక్క సందీప్‌గౌడ్**
**..మెరిట్ సాధించిన మొదటి, రెండవ బహుమతులుగా**
**విద్యార్థులకు రూ.10వేలు చొప్పున ఇస్తామన్న నాయకులు**

**శామీర్‌పేట, జనవరి 19, ప్రభాతవార్త:** దేవరయాంజాల్, శామీర్‌పేట, బొమ్మరాసిపేట్ గ్రామాల్లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నందున స్నాక్స్ అందించనున్నట్లు, ప్రభుత్వం అందించేవరకు నిత్యం అందజేస్తామని దాత రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు నక్క సందీప్‌గౌడ్ తెలిపారు. సోమవారం జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న శామీర్‌పేట మండలంలోని దేవం యాంజాల్, శామీర్‌పేట, బొమ్మరాసిపేట్ గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పర్యటించి నాయకులతో కలిసి విద్యార్థులకు స్నాక్స్‌ను పంపిణీ చేశారు. పదవతరగతి పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు ఒత్తిడికి తగ్గించుకునేందుకు కష్టపడి చదువుకునేలా సదుద్దేశ్యంతో స్నాక్స్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. పదవ తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో ప్రతిభ చాటిన వారికి రూ.10వేల చొప్పున బహుమతులను అందజేయటం జరుగుతుందని, మొదటి బహుమతిగా 10వేల రూపాయలు శామీర్‌పేట పెద్ద చెరువుకట్ట మైసమ్మ చైర్మన్ ఎం.మహేందర్‌యాదవ్, రెండవ బహుమతిని, కట్టమైసమ్మ ఆలయం మాజీ చైర్మన్ విలాసాగరం అశోక్ రెండవ బహుమతిగ 10వేల రూపాయలు అందజేయనున్నట్లు తెలిపారు. జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పదవతరగతి పరీక్షల్లో కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యార్థుల సంక్షేమం కోసం స్నాక్స్ ఇవ్వటానికి ముందుకు వచ్చిన నక్క సందీప్‌గౌడ్‌కు ప్రధానోపాధ్యాయులు


జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవతరగతి విద్యార్థులకు స్నాక్స్ అందజేస్తున్న రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు నక్క సందీప్‌గౌడ్,పాల్గొన్న జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, నాయకుల దృశ్యం

బాలేశ్, వేణు ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థుల్లో మరింత ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, ఉన్నత చదువులు చదవాలని పలువురు సూచించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పాఠశాల చైర్మన్ కట్ట మీనా కుమారి, దేవాలయ చైర్మన్ పి.లక్ష్మీనారాయణ, దర్మకర్తలు ఎ.భారతి, శామీర్‌పేట కట్టమైసమ్మ ఆలయ చైర్మన్ ఎం.మహేందర్‌యాదవ్, మాజీ చైర్మన్ విలాసాగరం అశోక్, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్ గౌడ్, నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎం.అంజనేయులు, పి.అశోక్, టి.శ్రీనివాస్‌రెడ్డి, ఎస్.బాల్‌రాజ్, ఇ.యేసుదాసు, టి.భరత కుమార్, నియోజకవర్గయూత్ కాంగ్రెస్ కార్యదర్శి కత్తి రమేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు లాక్కుంటే చూస్తూ ఊరుకోం

**షాబాద్ మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి**

**షాబాద్, జనవరి 19, ప్రభాతవార్త :** నిరుపేదలకు జీవనాధారమైన ప్రభుత్వ భూములు లాక్కుంటే చూస్తూ ఊరుకోమని మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివారం షాబాద్లో ఆయన రేగడి దోస్వాడ, తాళ్లపల్లి, మక్తగూడ, తిమ్మారెడ్డిగూడ గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ నాలుగు గ్రామాల్లో సుమారు 400 ఎకరాల వరకు ప్రభుత్వ భూమిని రైతుల నుండి తీసుకొని ప్రైవేటు సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం అప్పగిస్తున్నట్లు తెలుస్తుందని, అలాచేస్తే సహించేదిలేదన్నారు. ఎన్నో సంవత్సరాలుగా భూములను నమ్ము కొని సాగుచేసుకొని జీవనం కొనసాగిస్తున్న రైతుల పొట్ట కొట్టడం సరికా దన్నారు. వందల కుటుంబాలు ఆ భూముల్లో పంటలు సాగు చేస్తూ జీవిస్తు న్నారన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పట్నం అవినాష్ రెడ్డి

భూములు కోల్పోతే వారి కుటుంబాలు రోడ్డున పడతాయని తెలిపారు. ఈ నెల 22వ తేదిన ఈ గ్రామాల బాధితులకు మద్దతుగా కార్యక్రమం చేపడతామని, ఈ కార్యక్రమానికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కార్తీక్ రెడ్డిలు వస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

## నేడు నిరసన కార్యక్రమం


పమేన భీం భారత్

**చేవెళ్ల, జనవరి 19, ప్రభాతవార్త :** చేవెళ్ల నియోజకవర్గం పరిధిలోని ఆలూరు గ్రామములో మంగళవారం నిర్వహించ తలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పమేన భీం భారత్ సోమవారం పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్చి వీ బీ జీ రామ్ జీ పేరు మార్పునకు భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగు తుందని నియోజకవర్ గంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యల హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## దౌల్తాబాద్ కల్లు లింగయ్యగౌడ్ మృతి

**దౌల్తాబాద్,జనవరి 19,ప్రభాతవార్త:** కల్లు వ్యాపారంలో ఉమ్మడి పాలమూరు జిల్లానే శాశించిన లింగయ్యగౌడ్(102) మృతి చెందారు.కొడంగల్ నియోజకవర్గంలోని దౌల్తా బాద్ మండల కేంద్రానికి చెందిన లింగయ్య గౌడ్ వృధ్దాప్యంలో అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓఆసుపత్రిలో సోమవారంరోజు తుదిశ్వాస విడిచారు. కొడంగల్,నారాయణపేట ,మక్తల్, షాద్‌నగర్, పాలమూరు, దేవరకద్ర తదితర నియోజక వర్గాల్లో తన వ్యాపారాన్ని విస్త రించారు.అందరూ అతన్ని లింగయ్య మహారాజ్ అని పిలిచేవారు.తన సొంత గ్రామం దౌల్తాబాద్ మండలంలో మంగళవారంరోజు అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తన కుటుంబ సభ్యులు తెలిపారు.దౌల్తాబాద్ గ్రామ నివాసి అయిన లింగయ్య మహారాజ్ మృతి మండలానికి తీరనిలోటని పలువురు ఈ సంధర్భంగా తెలిపారు.


లింగయ్యగౌడ్ ఫైల్ ఫోటో

## చేగూరు హై స్కూల్ చదువులకు ప్రోత్సాహం

**యాభైవేల విలువచేసే సౌండ్ సిస్టం బహుకరణ**

**నందిగామ, జనవరి 19, ప్రభాతవార్త:** ఒకవైపు గ్రామ అభివృద్ధి.. మరోవైపు పాఠశాల అభివృద్ధికి పాటుపడుతూ చేగూర్ సర్పంచ్ మంకాల శ్రీశైలం ప్రజల, పాఠశాల ఉపాధ్యాయుల మన్ననలు పొందుతూ ప్రగతి వైపు దూసుకుపోతున్నారు. నందిగామ మండలం చేగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సొంత నిధులు రూ.50వేలతో కొనుగోలు చేసిన జెబిల్ సౌండ్ సిస్టంను పాఠశాల ప్రధానో పాధ్యాయులకు అందజేశారు. విద్యార్థుల చదువులను ప్రోత్సహిస్తూ పాఠశాల అభివృద్ధికి కృషిచేస్తున్న సర్పంచ్ మంకాల శ్రీశైలంను గ్రామస్తులు అభినందించారు.



పాఠశాలకు జేబీఎల్ సౌండ్ సిస్టంను అందజేస్తున్న సర్పంచ్ మంకాల శ్రీశైలం

# జానపద కళలను ప్రోత్సహించాలి

**సింగంపల్లి సీతారాముల కళ్యాణం**
**నాటకానికి రూ.25 వేల ఆర్థిక సహాయం**

**ఆమనగల్, జనవరి 19,ప్రభాత వార్త:** ఆమనగల్ మండలం సింగంపల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీసీతారాముల కళ్యాణం బయలు నాటకానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,టాస్క్ -సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి రూ.25వేలు ఆర్థిక సహకారం అందించారు.గ్రామీణ ప్రాంతాల్లో తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయ జానపద కళలను పరిరక్షి ంచి ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఐక్యత ఫౌండేషన్ సభ్యుల ద్వారా ఈ సహాయాన్ని నాటక నిర్వాహకులకు అందజేశారు.ఈ సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు మాట్లాడుతూ, గ్రామీణ జానపద కళలు మన సంస్కృతికి ప్రాణమని, రామాయణం వంటి బయలు నాటకాలు భారతీయ చరిత్ర, సంప్రదాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. నేటి యువతకు సంప్రదాయ విలువలు తెలియజేయడంలో ఇలాంటి కళారూపాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.గ్రామీణ జానపద కళాకారులకు తగిన ప్రోత్సాహం లభిస్తే వారి ప్రతిభ మరింత వెలుగులోకి వస్తుందని, ఈ ఉద్దేశ్యంతోనే సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గ్రామీణ కళలు, సాంస్కృతిక కార్యక్రమాలకు నిరంతరం సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు.గ్రామస్తులు, నాటక నిర్వాహకులు


కళాకారులకు నగదు అందజేస్తున్న ఐక్యత ఫౌండేషన్ ప్రతినిధులు

మాట్లాడుతూ గ్రామీణ జానపద కళలను ఆదరిస్తూ రూ.25 వేలు ఆర్థిక సహాయం అందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, గ్రామ మాజీ సర్పంచ్ నరసింహ, గ్రామస్తులు సత్తయ్య, విష్ణు, స్కైలాబ్, వెంకటయ్య, మల్లయ్య, లక్ష్మయ్య, జంగయ్య, యాదయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

# అన్నోజిగూడలో శ్రీగాయత్రీదేవి వార్షికోత్సవ వేడుకలు



**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 19, ప్రభాత వార్త:** పోచారం డివిజన్ అన్నోజిగూడ శ్రీ గాయత్రీ దేవాలయ వార్షికోత్సవ వేడుకలు ఈనెల 21 నుండి 23 వరకు మూడురోజులపాటు జరుగుతాయని శ్రీ మాతాసేవాశ్రమం ట్రస్ట్ బోర్డు సభ్యులు సోమవారం నాడొక ప్రకటనలో తెలిపారు. ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఈ నెల 21 వ తేదిన శ్రీ గాయత్రీ దేవి అభిషేకపూజలు, నిత్యపూజా, గోపూజ, గణపతిపూజ, అఖండ దీపారాధన, ధ్వజారోహణం, కలశస్థాపన, అగ్నిప్రతిష్ఠాపన పూజలతో పాటు సామూహిక కుంకుమార్చనలు, లక్షా కుంకుమార్చన పూజలు జరుగుతాయని తెలిపారు. ఈ నెల 22 వ తేదిన మహా చండీహవనం, లక్షా పుష్పార్చన వంటి పూజలు నిర్వహిస్తారు. ఈ నెల 23 వ తేదిన రుద్రహవనం, లక్షాఫలార్చన, పూర్ణాహుతి వంటి పూజలు జరుగుతాయని పేర్కొన్నారు. భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఆలయ నిర్వహకులు తెలిపారు.

# గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పరిపాలన సాగించాలి

**చేవెళ్ల శాసన సభ్యులు కాలే యాదయ్య**

**చేవెళ్ల, జనవరి 19, ప్రభాతవార్త :** గ్రామ అభివృద్ధి లక్ష్యంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు పరిపాలన సాగించాలి చేవెళ్ల శాసన సభ్యులు కాలే యాదయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని శంషాబాద్ మండలం ముచింతల్ స్వర్ణ భారతి ట్రస్ట్ లో నూతన సర్పంచ్ లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి కృష్ణా రెడ్డిలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తూ పంచాయతి వ్యవస్థను మరింత సమర్ధవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రజల ఆశయాలను నెరవేర్చే బాధ్యత సర్పంచ్ లదే అని, ప్రభుత్వ పథకాలు, ఆర్థిక వ్యవస్థ, పాలన విధానాలు, నిబంధనలు, నిర్వహణ అంశాలలో పూర్తి పరిజ్ఞానం కలిగి ఉండడం అవసరమని తెలిపారు. గ్రామస్థాయిలో పరిపాలన సమర్ధవంతంగా అమలు చేసేందుకు అవసరమైన నైపుణ్యం, జ్ఞానం అందించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ కార్యక్రమం గ్రామాభివృద్ధికి అత్యంత కీలకమైనదని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ డైరెక్టర్ పద్మజా, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, పద్మజా రాణి , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు


మాట్లాడుతున్న ఎస్ ఐ శ్రీకాంత్

**తలకొండపల్లి, జనవరి 19 ,ప్రభాతవార్త:** రోజురోజుకూ సైబర్ నేరాల సంఖ్య అధికమవుతున్న నేపథ్యంలో సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు పాటించాలని తలకొండపల్లి ఎస్సై శేఖర్ అన్నారు. ఈ రోజు చుక్కాపూర్ గ్రామపంచాయతీ దగ్గర ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ..మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. పెరుగుతున్న సాంకేతికను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు నేరస్తులు అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు.

ప్రజలందరూ అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్,సర్పంచ్ వీరేష్ లింగం, వార్డ్ మెంబర్లు, ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్స్ జగదీశ్,మహేష్, మహేష్ మరియు పోలీస్ సిబ్బంది, శ్రీనివాస్, కురుమయ్య, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు .

# పరిగి రోడ్డుకు ప్రగతి కాంతులు

**రూ.5.54 కోట్లతో అభివృద్ధి పనులు..**
**మాటల్లో కాదు.. చేతల్లోనే ప్రగతి: ఎమ్మెల్యే**

**షాద్‌నగర్, జనవరి 19, ప్రభాతవార్త :** షాద్ నగర్ పట్టణ కూడలితోపాటు పరికి రోడ్డును విస్తరించి, అభివృద్ధి పనులు చేపట్టేందుకు ముందడుగు వేస్తున్నామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలోని పరిగి రోడ్డు అభివృద్ధి పనులను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విస్తరణ ద్వారానే పట్టణ అభివృద్ధి జరుగుతుందని, విస్తరణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. పరిగి రోడ్ లో ఒక 10 ఫీట్లు, పట్టణ కూడలిపై విస్తరణ కోసం కొంత నష్టం వాటిల్లుతుందని అన్నారు. అయితే బాధితులకు పరిహారాలు ఇప్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. పట్టణ కూడలి విషయంలో నియంత్రత ధోరణి ప్రదర్శించకుండా అందరికీ ఆమోదయోగ్యమయ్యేలా చర్యలు


అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ప్రయత్నానికి మున్సిపాలిటీ ప్రజలు, నాయకులు, ముఖ్యంగా వ్యాపా రులు తమ సహకారాన్ని అందిం చాలని కోరారు. మేం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో మున్సిపాలిటీకి సంబంధించిన ఒక పని కూడా ఆగ లేదని, కాంట్రాక్టర్ల కారణంగా కొన్ని పనులు మాత్రం వెనకబడ్డాయని స్పష్టం చేశారు. అన్ని విధాల మున్సిపాలిటీని అభివృద్ధి చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. నేతలు అగునూరు విశ్వం, కాశీనాథ్ రెడ్డి, జమ్రుద్ ఖాన్, అగునూరు బస్వం తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్‌లో ఆర్జీలు ఎక్కువగా ఉంటే ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలి

**..మేడ్చల్ జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 19,ప్రభాతవార్త:** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా వ్యాప్తంగా ప్రజలు విచ్చేసి ప్రజావాణిలో 67దరఖాస్తులు ,వినతులు, ఫిర్యాదులు (ఆర్జీలు) అందినట్లు మేడ్చల్ జిల్లా డిఆర్ఓ హరి ప్రియ పేర్కొన్నారు. జిల్లా లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి డిఆర్ఓ హరి ప్రియ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగ డిఆర్ఓ హరిప్రియ మాట్లాడుతూ ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎంతో వ్యయ,ప్రయాసాలకు ఓర్చి కలెక్టరేట్‌లో ప్రజావాణిలో ఆర్జీలు సంబంధిత అధికారులు పరిష్కరిస్తారన్న నమ్మకంతో ఇవ్వటం జరుగుతుందని వాటిని జాప్యం చేయకుండ పరిశీలించి పరిష్కరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులను కూడ పరిశీలించి పరిష్కరించాలన్నారు. పెండింగ్‌లో ఎక్కువగా ఉంటే ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. తిరస్కరిస్తే కారణాలను వారికి తెలియజేయాలన్నారు. స్వీకరించిన ధరఖాస్తులపై తీసుకున్న చర్యలను వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన వివిధ శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఘట్‌కేసర్, జనవరి 19, ప్రభాతవార్త:** విద్యుత్ డిసిడబ్ల్యు పనులు, వేసవి కార్యాచరణ, కరెంట్ తీగల కింద చెట్లకొమ్మలు తొలగిస్తున్న కారణంగా మంగళవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని ఘట్‌కేసర్ విద్యుత్ ఏఈ బి.యశ్వంత్‌కుమార్ తెలిపారు. 11 కెవి చందుపట్లగూడ ఫీడర్ పరిధిలోని ఎదులాబాద్, చందుపట్లగూడ, మర్రిపల్లిగూడలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, 11 కెవి ఎదులాబాద్ ఎజిఎల్ ఫీడర్ పరిధిలోని ఎదులాబాద్ వ్యవసాయ కనెక్షన్లకు మధ్యాహ్నం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు, 11 కెవి డానో ఫీడర్ పరిధిలోని యంనంపేట్, ఘణాపూర్ ఇండస్ట్రీయల్, ఫకీర్‌టెక్యాలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని వినియోగదారులు, రైతులు గమనించి తమకు సహకరించాలని ఏఈ సూచించారు.



## అంబేద్కర్‌కు 250వ వారం పుష్పాంజలికి ఎంపీకి ఆహ్వానం

**ఘట్‌కేసర్, జనవరి 19, ప్రభాతవార్త:** ఈనెల 25న ఘట్‌కేసర్‌లో జరిగే అంబేద్కర్ విగ్రహానికి 250వ వారం పుష్పాంజలి కార్యక్రమానికి పిబిఐ సభ్యులు మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను ఆహ్వానించారు. సోమవారం ఎంపీ నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసిన అంబేద్కర్ సంఘ నాయకులు మేకల దాసు, మీసాల మల్లేశ్‌లు ఎంపీని శాలువాతో సన్మానించారు. ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ (అంబేడ్కరిట్ల గ్లోబల్ నెట్‌వర్క్) ఆధ్వర్యంలో ఘట్‌కేసర్‌లో గత 249 వారాలుగా అంబేద్కర్‌కు నిత్యపూల కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మేడ్చల్ జిల్లా పిబిఐ సమన్వయకర్త మీసాల అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో 250వ వారం హాజరు కావాలనని ఎంపీ రాజేందర్‌కు ఆహ్వానపత్రికను అందజేశారు. మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, నాయకులు కాలేరు రామోజీ, బండారు రాందాస్, బిక్షపతి, గణేశ్‌గౌడ్, సురేశ్‌గౌడ్, ఆనంద్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.